ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం

మెరుపుదాడిలో ఒకే గ్రామంలో

మద్యం బాటిళ్లు పట్టివేత

ట్రైనీ ఐపిఎస్ వసుంధర యాదవ్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ట్రైనీ ఐపిఎస్ వసుంధర యాదవ్ అన్నారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి చేయగా కేవలం ఎలగందల్ గ్రామంలో 20 బెల్ట్‌షాపుల నుంచి అధిక సంఖ్యలో మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. 40 వేల 735 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోగా వాటి విలువ సుమారుగా రూ.26 వేల 280 ఉంటుందన్నారు. దీంతో పాటు నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ స్వాతి, ఏఎస్ఐ రామస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ విధులను అధికారులు

# పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/మంథని/ముత్తారం :** రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ,జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్‌కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపిడిఒ సురేష్,ఎంపిఒ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహ సిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న

# సిపిఐ నాయకుల అక్రమ అరెస్టు

సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న సిపిఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి తెలిపారు. ఎన్నికలకు ముందు సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయకుండా ప్రధానంగా తానే చేసిన తప్పుడు విధానాల ఫలితంగా గత సంవత్సరం కాలంగా పవర్‌లూం వస్త్ర పరిశ్రమలో సంక్షభం ఏర్పడిందన్నారు. వస్త్ర పరిశ్రమ గురించి అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయని కేటిఆర్ వైఖరి నిరసిస్తూ బుధవారం సిపిఐ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేటిఆర్ క్యాంప్ కార్యాలయం ముందు దర్నాకు వెళ్తున్న సిపిఐ నాయకులను అరెస్టు చేశారని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. నాకు సిరిసిల్ల ప్రాంతం రాజకీయ భిక్ష ప్రసాదించిందని ఎన్నికలు అయిపోగానే నేను స్థానికంగా సిరిసిల్లలోనే వారానికి నాలుగు రోజులు ఉంటానని, ఇక్కడ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కారం చేయడంలో ముందుంటానని చెప్పి, ఏడాదిన్నర కావోస్తున్న ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఈ ప్రాంత ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులను తొలగించిన టీ స్టాల్‌ను కేటిఆర్ రెండు రోజుల క్రితం తన పేరు పెట్టుకుని తన బొమ్మ వేయించుకుని ఆ హోటల్ ప్రారంభోత్సవానికి వచ్చారని, అతనికి ఉపాధి చూపించినందుకు మేము స్వాగతిస్తున్నామని అదే క్రమంలో ఈ ప్రాంత ప్రజల ప్రధాన సమస్య అయిన పవర్‌లూం సమస్యకు పరిష్కారం చేస్తే ప్రతి పవర్‌లూం పై కేటిఆర్ పేరు రాసుకుని ఫోటో పెట్టుకుని పూజిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రమేష్ స్వామి, రాఘవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు

# న్యాయం చేయాలి

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలన్నారు. కేసుల్లో బాగంగా అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం వీలైనంత త్వరగా జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చింతకుంటలోని అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, భగత్‌నగర్‌లో కేటాయించిన స్థలానికి ప్రహారీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం కూడలి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ అంశాలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీసు కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారమైన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంవత్సరం వారీగా వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేష్, డిటిడిఓ జనార్దన్, బిఎండబ్ల్యూ, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపిపాల్గొన్నారు.

## కొత్త పంచాయతీలను

# రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి

శాసన మండలిలో మాట్లాడిన

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం తండాలను,ఇతర పల్లెలను గ్రామ పంచాయతీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖ కు సూచించారు.బుధవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో ఈ అంశాన్ని గూర్చి మాట్లాడారు.గతంలో కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డ వాటితో పాటుగత ప్రభుత్వం తండాలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికి భూముల హద్దులు, సర్వే నంబర్ల వారీగా పట్టా భూముల విషయం గూర్చి జిల్లా రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో కొత్త పంచాయితీలకు ఆదాయం రావడం లేదని వివరించారు. రెవెన్యూ శాఖ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త పంచాయతీలోని భూముల సర్వే నంబర్లను డిలీమిటేషన్ చేసి రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తే రెవెన్యూ పరంగా ఆదాయం కొత్త పంచాయతీలకు వస్తుందని ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు. కొత్తగా ఏర్పాటైనా గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయకపోవడంతో ఇంకా రేషన్ సరుకుల కోసం పక్కనున్న పాత పంచాయతీలకే ప్ర జలు వెళ్తున్నారని జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చా రు. రెవెన్యూ గ్రామాలుగా కానీ, రేషన్ షాపులు లేని గ్రామపంచాయతీలను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెవిన్యూ గ్రామాలు, రేషన్ షాపులు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభు త్వం రెవెన్యూ శాఖకు తగు చర్యలు చేపట్టే విధంగా ఆదేశా లు ఇవ్వాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.జగిత్యాల మునిపాలిటీ పరిధి విస్తరణలో భాగంగా సమీపంలోనీ న ర్సింగాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 420,21,437 ,నూకపల్లి గ్రామంలోని సర్వే నంబర్లను జగిత్యాల మున్సిపాలిటీలో కలపాలని జీవన్ రెడ్డి మండలిలో మాట్లాడుతూ ప్రభుత్వానికి సూచించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌పై చర్యలుతీసుకోవాలి

**ప్రజాపక్షం/సారంగపూర్:**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తాను ఎలాంటి బకాయిలు లేకున్నా తెలియకుండా బ్యాంక్ ఖాతా లాక్ చేశారని మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని లహరి ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్లితే జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం బట్టపెల్లి గ్రామానికి చెందిన లహరి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహిళ సంఘాల ద్వారా పది మంది సంఘ సభ్యులు కలిసి లోన్ నిమిత్తం 20,0000లక్షలు తీసుకొన్నారు. 9 మందికి సంబంధించిన 180000 లక్షలు విత్‌డ్రా కోసం సారంగపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌కి వెళ్లగా తాన యొక్క అకౌంట్ నంబర్ 79037491273గల నంబర్‌ను బ్యాంక్ మేనేజర్ అకౌంట్ నంబర్‌ను లాక్ చేశారని, తాను బ్యాంకుకు చెల్లించాల్సిన ఎలాంటి బకాయిలు లేవని, సమాచారం లేకుండా అకౌంట్ బ్లాక్ చేసిన మేనేజర్ పై చర్యలు తీసుకోని తానకి న్యాయం చేయాలని లహరి కోరారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్ గ్రామంలో గ్రామస్తుల కొంగు బంగారమైన పోచమ్మ తల్లి బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంధర్బంగా గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు, భక్తులు, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారికి గ్రామస్తులందరూ పెద్ద పండుగ చేసుకుంటామని ఈ సంవత్సరం సైతం బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నామని , అందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు. కార్యక్రమంలో తమ్మనవీణ రాజు యాదవ్, పునీందర్ యాదవ్, తిరుపతి యాదవ్, శ్రీను యాదవ్, నారాయణ యాదవ్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి శాలువాతో సత్కారం

**ప్రజాపక్షం/రామడుగు:**రామడుగు మండల సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.రాజును యువజన కాంగ్రెస్ నాయకుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడి దిలీప్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మల్యాల అక్షయ్ కుమార్, మామిడి రాజశేఖర్, పురెళ్ల రాహుల్, బసరవేని అజయ్, కార్తీక్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం దేవాదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రాజేష్, అసిస్టెంట్ స్థపతి వెంకటేష్ పనులను పర్యవేక్షించారు. అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, అసిస్టెంట్ స్థపతి వెంకటేష్, మాజీ ఎంపిపి రమేష్, దేవస్థానం మాజీ చైర్మన్ సుమన్, అర్చకులు పెద్ద సంతోష్‌చార్యులు, కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### అధికారికంగా ధర్మ భిక్షం జయంతి, వర్ధంతిలను

# ప్రభుత్వం నిర్వహించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యుడు ధర్మబిక్షం జయంతి, వర్దంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ట్యాంకు బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాల వేసి 14వ వర్దంతి కార్యక్రమాన్ని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దున్నే వానికి భూమితో పాటు గీసే వాడికే చెట్టు నినాదం ఇచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆనాడు కార్మికులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి గీత పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాడి వారి హక్కులను సాధించిన గొప్ప నాయకుడని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడిగా చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శిగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్ ప్రేరణతో తెలుగు భాష విద్య ప్రాథమిక అవసరాన్ని గుర్తించి చాలామంది విద్యారంగానికి ఆకర్షించే విధంగా సూర్యపేట కేంద్రంగా హాస్టల్ నెలకొల్పి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ధర్మబిక్షం ఆశయ సాధన కోసం నేటి యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు, నాయకులు రామారపు వెంకటేష్, మహేష్, సందీప్, అజయ్, సన్నీ తదితరులున్నారు.

## కెసిఆర్‌పై కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది?

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు
గుగ్గిల్లపు రమేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల కెసిఆర్ గురించి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది? అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ప్రశ్నించారు. కెసిఆర్ చరిత్ర గురించి చెబితే బిఆర్ఎస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని, వాస్తవాలను జీర్ణించుకోలేక అవాకులు చెవాకులు పేలుతున్నారని ఘాటుగా విమర్శించారు. బుధవారం కరీంనగర్ బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ అసలు చరిత్రలో దొంగనోట్ల అంశంలో కేంద్రమంత్రిగా పని చేసినప్పుడు సహారా స్కాం, ఈఎస్ఐ స్కాంలలో ఆయన పేరు ప్రధానంగా వినిపించిందన్నారు. పత్రికల్లో కథనాలు వచ్చాయని, ఈ చరిత్ర గురించి కరీంనగర్ బిఆర్ఎస్ నేతలకు తెలియకపోతే తెలుసుకోవాలన్నారు. అసలు కరీంనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదన్నారు. చల్ల హరిశంకర్ ప్రజాక్షేత్రంలో నుంచి వచ్చిన నాయకుడు కాదని, ఆయన ఏ ఎన్నికల్లోనూ పోటీ చేసిన చరిత్ర లేదన్నారు. ఆయన ఓ నామినేటెడ్ పొలిటీషియన్ అన్నారు. అలాంటి వ్యక్తి ప్రజల మన్ననలతో ఆశీస్సులతో కరీంనగర్ పార్లమెంటు నుంచి రెండు సార్లు గెలుపొందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత స్థాయి ఉందా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్ పరిధికి మించి మాట్లాడుతున్నారని, ఆయన నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, తాజా మాజీ కార్పోరేటర్ కాసర్ల ఆనంద్, వంగల పవన్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, కరీంనగర్ జోన్ అధ్యక్షుడు బండారి గాయత్రి దేవి, శ్రీనివాస్, తణుకు సాయి, ప్రసన్న తదితరులున్నారు.

## సిఎంను కలిసి శాతవాహన విసి ఉమేష్ కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి;**విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్‌లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాలను, శాతవాహన విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో న్యాయ కళాశాలను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్బంగా విసి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ 2025 26 సంవత్సరానికి న్యాయ కళాశాల తరగతులు బోధించబడతాయని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇంజనీరింగ్, న్యాయ కళాశాలలతో విద్యాకుసుమాలు విరబూస్తాయన్నారు. చాలా మంది పేద పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, ఎన్నో రోజులుగా నిరీక్షణలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడంలో తోడ్పాటునందించిన బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కరీంనగర్‌లో రెండు న్యాయ కళాశాలలు ఉన్నప్పటికీ విశ్వవిద్యాలయ ఆవరణలో న్యాయ కళాశాల లేదని, దీంతో కరీంనగర్ న్యాయ విద్యలో ముందుకు దూసుకు వెళ్తుందని పేర్కొన్నారు. పదేళ్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు చాలా ఎక్కు అవకాశాలు కల్పిస్తుందని, రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పడమే కాకుండా ఉన్న యూనివర్సిటీలలో కొత్త కోర్సులు మంజూరు చేయడం లాంటి కార్యక్రమాలతో విద్యారంగంలో తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కామర్స్ విద్యార్థులకు అపారమైన అవకాశాలు




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** కామర్స్ విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలచైర్మన్ యాద రామకృష్ణ అన్నారు.జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు బుధవారం నిర్వహించిన కామర్స్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన లభించింది. కామర్స్ లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయుటకు నిర్వహించిన ఈ పరీక్షలొ సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానాన్ని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన గ్రీష్మ కైవసం చేసుకున్నది. ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు తమ నేర్చుకున్న విద్యకు నైపుణ్యాన్ని జోడిస్తే మంచి వ్యాపారవేత్తలుగా ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నలంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్. రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్. ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, కామర్స్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతయిన బాలుడి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** స్నానం చేయడానికి చెరువులో దిగిన ఓ విద్యార్థి చెరువులో మునిగి గల్లంతైన ఘటన గొల్లపల్లి మండల లో చోటు చేసుకుంది .స్థానిక ఎస్ఐ చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రంగదామునిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న నేరెళ్ల నరేష్ (12 సంవత్సరాలు )అనే బాలుడు ఈత కొట్టేందుకు రంగదాముని పల్లి చెరువులో దిగిన నరేష్ కు ఈత రాకపోవడంతో ,ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించాడని అతని తండ్రి నేరెళ్ల పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ చిర్ర సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంజన్న హుండీ ఆదాయం 1 కోటీ9 లక్షలు



**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం లో బుధవారం రోజున హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ లలిత సేవా ట్రస్టు వారిచే 12 హుండీలు 55 రోజులకు గాను విప్పి లెక్కించగా హుండీ ఆదాయం నగదు రూపాయలు ఒక కోటి 9 లక్షల 13 వేల 3 వందల 39 రూపాయలు 01,09,13,339 రూపాయలు వచ్చినవి. హుండీలు లెక్కింపు చేయగా వచ్చిన మిశ్రమ వెండి, బంగారం, తిరిగి బ్యాగ్‌లో వేసి సీల్ చేసి హుండీలో భద్రపరచారు. విదేశీ కరెన్సీ 109నోట్స్ వచ్చినాయి. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాధికారిగా శ్రీమతి సుప్రియ, సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ కరీంనగర్ విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో ఇవో శ్రీకాంతరావు, ప్రధాన అర్చకులు స్థానాచార్యులు, పర్యవేక్షకులు సునీల్‌కుమార్, చంద్రశేఖర్, హరిహరనాథ్, ఆలయ సిబ్బంది, ఏఎస్ఐ , మహిళ కానిస్టేబుల్స్ , హోంగార్డ్స్, బ్యాంక్ సిబ్బంది, సెక్యురిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి గణపతికి వెండి పాదుకలు బహుకరణ

**ప్రజాపక్షం/ జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపులోని శ్రీ శక్తి గణపతి దేవాలయంలో స్వామివారికి భక్తు లసౌజన్యంతో వెండితో తయారు చేసిన పాదుకలను స్వామివారికి బహుకరణ చేశారు. స్థానిక ధరూర్ క్యాంప్ కోదండ రామాలయం నుండి భక్తులు మంగళహారతులు, మేళ తాళాలతో పల్లకితో శోభా యాత్ర నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పాదుకలను సమర్పించారు. అనంతరం స్వామివారికి వేద పండుతులు పంచామృత అభిషేకాలు నిర్వహించి , ఆలయంలో భక్తులచే గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రణయ్‌ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు

## డిఇఓ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం రోజున డిఈవో జనార్థన్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి పరీక్షల దృష్ట్యా మధ్యాహ్నం సమయంలో నిర్వహిస్తున్న తరగతులు, మధ్యాహ్నభోజనం మరియు మండల వనరుల కేంద్రం వివరాలను పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చూడాలని, వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఢిల్లీలో ఎ ఐసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్ ఢిల్లీలో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అందులో భాగంగా ఢిల్లీలో నిజామాబాద్ డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణుతో కలిసి నరేందర్ రెడ్డిలు మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు.

## 29న శంకరపట్నం వారసంత వేలం

ప్రజాపక్షం/శంకరపట్నం:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో జరిగే వారసంత వేలాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఎంపిడివో కృష్ణ ప్రసాద్ తెలిపారు. 2025 26 సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న ఈ వారసంత వేలం పాటలో ఆసక్తిగల వారు నిబంధనల మేరకు రూ.10 వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

## విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలి

చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్

ప్రజాపక్షం/రామడుగు;విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలోనూ ముందుండాలని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో సమగ్ర పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు యుక్త వయస్సులో చెడు ప్రలోభాలు గంజాయి, గుట్కా మత్తు వంటి పదార్థాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులుపాల్గొన్నా రు.

## సామాజిక కేంద్రాన్ని సందర్శించిన కాయకల్ప బృందం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప బృందం డాక్టర్ మంజుల నంగునూరు నుండి వచ్చారు.బుధవారం పిల్లల వైద్యని పుణురాలు నర్సింగ్ అధికారి డాక్టర్ శ్రావణి,ఫార్మసిస్ట్ శ్వేత,జూనియర్ అసిస్టెంట్ లిఖిత సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలోని మౌళి కవసతులు ,రికార్డులు,పరిసరాలను పరిశీలన చేవారు.అనంతరం సిబ్బందిని అభినందించారు.డీఓట డాక్టర్ టి,ప్రదీప్‌కుమార్,ఇంచార్జ్ మెడికల్ అధికారి బాబు,జనరల్ మెడిసన్ ఎండి రఘు,హెడ్ నర్స్ శిరిష,ఐసిఎన్ స్పందన,వైద్య సిబ్బంది వెంట ఉన్నారు.

## రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 28న కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టను న్నట్లు ఆయన తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో కిసాన్ మోర్చా నాయకులు, ఉమ్మడి జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్త శుద్ధి లేదన్నారు. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందన్నారు. నేటికీ జిల్లాలో వేలాది మంది రైతులు రుణమాఫీ కోసం కాళ్లరిగేలా సంబంధిత కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. రైతు భరోసా విషయంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని గోసపెడుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు రుణమాఫీ , రైతు భరోసా అంశాలలో రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎన్నో మాయమాటలు చెప్పి అడ్డదారిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలు, అడ్డగోలు వాగ్దానాలతో ప్రజలను నయవంచనకు గురిచేసిందన్నారు. అన్నం పెట్టే రైతన్నను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రుణమాఫీపై అనేక ఆంక్షలు, కొర్రీలు, నిబంధనలు పెట్టి రైతాంగాన్ని ఏడిపిస్తుందన్నారు. సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రెండు లక్షలపై రుణం ఉన్నవారికి, రుణమాఫీ వర్తించదని ప్రకటన చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో అందరికీ రుణమాఫీ చేస్తామని, నేడు కొందరికే రుణమాఫీ చేస్తూ రైతులను కాంగ్రెస్ సర్కారు నట్టేట మోసం చేసిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి, మాజీ ఎంపిపి వాసాల రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## భారమైన హృదయంతో పరీక్షకు హాజరైన అమన్‌రెడ్డి

ధైర్యం చెప్పి పరీక్ష కేంద్రంలోని పంపిన చైర్మన్ అనంతరెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఆటల్లో ఫస్ట్ వచ్చావు.. చదువులోనూ ఫస్ట్ రావాలి నాన్న.. అందరూ మెచ్చుకునేలా మంచి మార్కులు సాధించాలి నాన్న అంటూ ఆశీర్వదించి పదవ తరగతి పరీక్షలకు పంపిన తల్లి ఆ పరీక్షలు ముగియకుండానే కొడుకు సాధించిన ప్రగతి చూడక ముందే అనంతలోకాలకు వెళ్లిన తీరు అందరి హృదయాలను కలిచివేసింది. కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో అమరం అమన్‌రెడ్డి పదవ తరగతి చదివాడు. ఈ నెల 21 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పరీక్షలు బాగానే రాసిన అమన్ రెడ్డికి అంతలోనే విషాదం నెలకొంది. సోమవారం తన తల్లి అమరం మౌనిక గుండెపోటుతో మృతి చెందింది. రాజన్న సిరిసిల్ల కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మంగళవారం అంత్యక్రియలు జరిగాయి. భారమైన హృదయంతో ఒక పక్క తల్లిని కోల్పోయిన అమన్‌రెడ్డి బుధవారం కరీంనగర్ జ్యోతినగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసేందుకు హాజరయ్యారు. మనోధైర్యం కోల్పోయిన అమన్‌రెడ్డిని బుధవారం ఉదయం పరీక్ష కేంద్రం వద్ద మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి ఓదార్చారు. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, ధైర్యంగా పరీక్షలకు హాజరుకావాలని అమన్‌రెడ్డిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన ఆయన పరీక్ష కేంద్రంలోకి పంపించారు. నీకు నేనున్నా ధైర్యంగా పరీక్షలన్నీ రాయాలంటూ సూచించారు. ఈ సందర్భంగా అమన్‌రెడ్డి మాట్లాడుతూ తన తల్లి ఎప్పుడు తనను ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పేదని, తన తల్లి కోరిక మేరకు ఉన్నత స్థానంలో నిలిచి అమ్మ కోరిక నెరవేర్చుతానని భారమైన హృదయంతో చెప్పుకొచ్చాడు. అమన్ రెడ్డిని పరీక్ష కేంద్రం వద్ద ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు, స్నేహితులు ఓదార్చారు.

## దొంగతనం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష , జరిమానా



ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్‌మాట్లాడుతు కొడిమ్యాల మండలం పుదూర్‌కి చెందిన ఎమ్ఎల్ నారాయణ(50), తండ్రి అంజయ్య వేములవాడ ఆర్టీసీ బస్ డిపో ఏడిసి గా పని చేస్తుండగా రోహిత్ బాబూలాల్ కాలే (27), తండ్రి ప్రకాష్ కాలే, సూర్య నగర్ కాలనీ, మచ్చ బొల్లారం, అల్వాల్, హైదరాబాద్ అనేవ్యక్తిని నారాయణమోసం చేసి 50,000/ రూపాయల దొంగతనంనకు పాల్పడగా, నారాయణ తేదీ. 28.10.2023 రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తరలించడం జరిగింది. విచారణ అనంతరం విచారణ అధికారి అంజయ్య కోర్టులో చార్జిషీట్‌దాఖలుచేయగాఎస్.ఐరవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు.ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసువాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నిందితునికి 3 సంవత్సరంల కారాగార జైలు శిక్షతోపాటు 6000/ రూపాయలు జరిమానా విధించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుంది

ప్రజాపక్షం/వేములవాడ టౌన్: విధి నిర్వహణలో భాగంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని, ఈ ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి వారు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించావాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్టేషన్ల సీఐలు, ఎస్సైల తో కలిసి ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతో పాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలనే ఉద్దేశంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు, శారీరక, మానసిక దృఢత్వాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు వీరప్రసాద్, ఎస్సైలు , తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు



ప్రజా పక్షం/ వేములవాడ: రాష్ట్రబిసి కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సు రేందర్, రంగు బాలలక్ష్మి బు ధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్‌కు, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వా గతం పలికారు, అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇఒ వినోద్ ప్రసాదం అందజేశారు. వేదపండితులు చైర్మన్, సభ్యులను ఆశీర్వ చనం చేసారు. ఈ కార్యక్రమంలో బిసి స ంక్షేమ అధికారి రాజమనోహర్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తుకు పునాది



ప్రజాపక్షం/రామడుగు:చదువుతోనే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునీందర్ అన్నారు. మంగళవారం రాత్రి అక్షర స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలను రాపోస్డియా పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తల్లిదండ్రులనుద్దేశించి కరెస్పాండెంట్ మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలను చదువు విషయంలో ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ విద్యాబోధన తీరును పాఠశాలకు వచ్చి ప్రశ్నించాలని కోరారు. విద్యార్థులు ముఖ్యంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల వైపు దృష్టి పెట్టాలన్నారు.అనంతరం యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, ఎంపిటిసి నరేందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ మినుకుల రాధ, తల్లిదండ్రులు, విద్యార్థులున్నారు.

## కుక్కే కదా అని నిర్లక్ష్యంతో ట్రాక్టర్ నడిపి..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మామిండ్ల వెంకటేష్ ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో నడిపి పెంపుడు కుక్క మరణానికి కారకుడయ్యాడు.దీంతో ఎల్లారెడ్డిపేట ఎస్ఐరమాకాంత్ విచారించి కేసునమోదు చేశామని విలేకరులతో తెలిపారు.వివరాల్లోకి వెలితే బుధవారం అదే గ్రామానికి చెందిన కంకనాల బాలలింగం తన పెంపుడు కుక్కపై వేగంగా ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది.అక్కడికక్కడే పెంపుడు కుక్క చనిపోయింది.కుక్క యజమాని పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకున్నారు.

## వరకట్నం వేధింపులు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మూడు లక్షలు తేవాలని వివాహితను ఇబ్బందులకు గురి చేసినందుకు ముగ్గురువ్యక్తులపై కేసు నమోదు అయిందని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి కి చెందిన పోతుల శిరిషను 4 సంవత్సరాల క్రితం పోసానిపేటకు చెందిన పోతుల రాజిరెడ్డికి ఇచ్చి పెళ్ళి చేశారు.కట్నం గా రెండులక్షలు.పదితులాల బంగారం ఇచ్చి వివాహం జరిపించారు.మరో మూడు లక్షలు అదనపు కట్నం తేవాలని డిమాండ్ చేయడమే కాకుండా శారీరకంగా,మానసికంగా హింసిస్తున్నారని భర్తతో పాటుగా అత్త,మామలపై ఎల్లారెడ్డిపేట ఠాణాలో కేసునమోదు అయింది.

## పార్లమెంటు ముట్టడిలో పెద్దపల్లి యూత్ నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :**జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ డిల్లీలో ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీఅన్యాయం చేశారని ఆరోపించారు. నిరుద్యోగులతో చెలగాటమాడితే సహించేది లేదని, వెంటనే కేంద్రప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దేశ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమాల్లో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/చందుర్తి :**మండలం లోని మల్యాల గ్రామం లో రూపాయలు 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామం లోని 3వ వార్డు లో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక బీజేపి నాయకులు బుధవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3వ వార్డు లోని తోట శంకర్ ఇంటి నుండి మల్యాల బలరాం ఇంటి వరకు దాదాపు 40 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు.అలాగే గ్రామం లో మిగిలిపోయిన రోడ్లు సైతం ఎంపి బండి సంజయ్ సహాకారం తో దశల వారీగా పూర్తి చేస్తామన్నారు.తమ గ్రామం లో సిసి రోడ్డు ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసిన ఎంపి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపి నాయకులు సతీష్ , సుధాకర్ , ముఖేష్ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన ఈర్ల భాగ్య లక్ష్మి సతీష్ కుమార్ ల కుమారుడైన విక్రమాదిత్య రామగిరి మండలం సెంటనరి కాలనీ లోనీ కృష్ణవేణీ టాలెంట్ పాఠశాలలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయి ప్రగతి విద్యానికేతన్ బేగంపేట పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి నిన్న వెలుబడిన జాతీయ జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి అర్హత సాధించాడు. ఈ విద్యార్థిని పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి సన్మానించా రు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయిని రాజనర్సు, వెంకన్న తల్లి గత పది రోజుల క్రితం మృతి చెందగా మృతురాలి 11వ రోజు కార్యక్రమాలు బుధవారం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళిగౌడ్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**పోక్సో చట్టం, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, 100,1098,1930 హెల్ప్‌లైన్ నంబర్లు మరియు పోక్సో చట్టం, స్వీయ రక్షణ వంటి పలు అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే యువత మొబైల్స్ ఎక్కువ వాడటం వల్ల వివిధ రకాలైన సైబర్ వలలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలియని యాప్, మెసెజ్ లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. యువత వ్యసనాలకు బానిసై మానసిక ఒత్తిడిలకు గురవుతున్నారని, సరైన మార్గం చూపడంలో తల్లిందండ్రుల, గురువుల పాత్ర చాలా కీలకమైందని అన్నారు. విద్యార్థులందరు క్రమశిక్షణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, పోటీ తత్వాన్ని పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సరిత, ప్రతాప్ కుమార్, రవి, రామస్వామి, జనరల్ స్పెషలిస్ట్ దేవిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సిఐపై చర్యలు తీసుకోండి

### సిపికి పిర్యాదు చేసిన ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని 1టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం అన్నారు. బుధవారం రోజున రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ సిపి కి వినతి పత్రం అందజేసిన అనంతరం ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ బాధితుల పక్షాన సమస్య ఉందని సీఐ దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరించకుండా అసభ్యకరమైన పదజాలంతో తిడుతూ, నువ్వు ఎవడు, నువ్వు ఎందుకు వచ్చావు, నీ సమస్యనా,నీకు ఏం అవసరం, సమస్యను పరిష్కరించం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ, నన్ను బయటికి గెంటేయ్యండి అంటూ,నా అసలైన రూపం నీకు తెలువదు అంటూ హెచ్చరించడం జరిగింది.మొన్నటికి మొన్న మహిళా కార్పోరేటర్స్ పై, మరియు యువ న్యాయవాది పై , దురుసుగా ప్రవర్తించిన ఘటన మరువక ముందే మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం చేస్తు, బాధితుల సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులే తన లక్ష్యంగా పెట్టుకొని , బాధితుల పక్షాన వెళ్ళిన ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తిస్తున్న సిఐ పై చర్యలు తీసుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ సీపీని కోరడం జరిగింది. సిపి సానుకూలంగా స్పందించి సిఐ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సిపి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి లో సివిల్ డిపార్ట్‌మెంట్ కార్మికుల చేరిక




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న పలువురు కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి లో చేరారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో వారికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, ఎంతో మంది నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు ఏఐటియుసి పోరాటం వల్లనేనని వారు అన్నారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం పోరాటం చేయకుండా ప్రభుత్వ పాలకులు, యాజమాన్యాలు హక్కులు అమలు చేయరని, కార్మిక వర్గ హక్కుల సాధన లో ఏఐటియుసి ముందుంటుందని వారు తెలిపారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ లో చేరిన వారి లో సంధ్యారాణి, మంథని సతీష్ కుమార్‌లు ఉండగా, సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాట వేదిక ఏర్పాటు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మ ణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ ప్రజా సంఘాలు,అస్థిత్వ సంఘాలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లుగా ముడిమడుగుల మల్లన్న,మర్రి వెంకటస్వామి,తాళ్లపల్లి లక్ష్మ ణ్,వెంకట మల్లయ్య,రాజమల్లయ్య,రామిళ్ల బాపు,జిన్నాం ప్రసాద్,లెనిన్,బాలసాని రాజయ్య,దండు అంజన్న,బాపన్న, సతీష్,కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య,శ్రీపతి రాజగోపాల్,టి.రత్న కుమార్,కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మ ణ్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకున్న ఆటో డ్రైవర్‌కు జరిమానా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**పరిమితికి మించి పాఠశాల విద్యార్థులను ఆటోలో ఎక్కించుకుని నిర్లక్ష్యంగా ఆటో నడిపిన గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొమిరె అభిషేక్‌కు 2వేలు జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు బుధవారం ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఆగస్టు 7 తారీఖున బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ ఖాసీం పెట్రోలింగ్ లో భాగంగా నామాపూర్ గ్రామం ఎక్స్ రోడ్ వద్దకు వచ్చేసరికి అతివేగంగా నిర్లక్ష్యంగా గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొమిరె అభిషేక్ అనే వ్యక్తి ఆటోలో పరిమితికి మించి (16మంది విద్యార్థులు) ఎక్కించుకుని నడపడం వల్ల పాఠశాల పిల్లలకు ప్రాణాలకు హానీ కలిగే ప్రమాదం ఉన్నదని ఆటో నడిపిన వ్యక్తిపై చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయగా, ముస్తాబాద్ ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేయగా, కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ ఆటో డ్రైవర్‌కు 2వేలు జరిమానా విధించినట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపారు.

## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు, పూజా తప్పకుండా పాటించాలి

### రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు

### అధికారుల సమావేశంలో సూచించిన ఆర్‌డిఒ రాజేశ్వరరావు



**ప్రజా పక్షం/ వేములవాడ:** శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 06 వరకు 8 రోజుల పాటు ఉగాది మరియు శ్రీరామనవమి నరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించటానికి, మంగళవారం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ నందు వేములవాడ రెవెన్యూ అధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డిఓ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రామనవమికి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూ లైన్ లో ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు నిర్వహించబడునని తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని కోరారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు మరియు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. మహాశివరాత్రి జాతర ఏ విధంగానైతే అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కల్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులను కోరారు.

## ఔషధాలపై ప్రకటనలు చేయడం చట్ట విరుద్ధం



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలపై ప్రకటనలు చేయడం చట్ట విరుద్ధమని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని తెలిపారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఔషదాలపై ప్రకటనలు ఉన్న కారిఫోర్డ్ సిరప్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడిస్ 1954 చట్టం ప్రకారం మందుల లేబుళ్లు కవర్లపై ప్రకటనలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, కారిఫోర్డ్ సిరప్ పై జ్వరాన్ని తగ్గిస్తుందని ముంద్రించారని, ఇలా ముద్రించిన తయారీ సంస్థ తిరుపతి మెడికేర్ హైదరాబాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన స్లేట్ విద్యార్థులు




**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో గల స్లేట్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నవో దయ పాఠశాలకు ఎంపికైయ్యారని పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుండి ఇప్పటి వరకు 50 మందికి పైగా విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొం దడం జరిగిందని ఈ పాఠశాల విద్యా ప్రమాణాలకు విజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఇదే విజయపథాన్ని కొనసాగిస్తూ, ముగ్గురు విద్యార్థులు ఎం. అయాన్, బి. చిన్న, ఎస్. అఖిలేశ్ యాదవ్ 2025 నవోదయ ప్రవేశ పరీక్షల్లో సీటు సాధించడం ఎంతో గర్వకారణమని తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రతీ విజయానికి వెనుక ఉన్న టీచర్ల శ్రమ, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల మద్దతు ఈ ముగ్గురు సాధించిన ఫలితానికి త్రికరణ శక్తులుగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్లేట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, ఉపాధ్యాయులు రంజిత్, రమ్మ, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** జిల్లాలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులనుఉ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శుక్లాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ధేశిత సమయంలోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు పథకం ఫలాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ నమూనా ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీకంగా సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తునలు రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదనంతరం పట్టణంలోని సంతోష్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు దండే విఠల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కోసం సమావేశమైన ఎన్నికల సాధన సమితి



**ప్రజాపక్షం/ మందమర్రి :** స్థానిక శ్రీకృష్ణ గార్డెన్స్‌లో మందమర్రి మున్సిపాలిటి ఎన్నికల కోసం అఖిలపక్ష సమావే శం ఏర్పాటు చేశారు. మందమర్రి మున్సిపాలిటికి పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కానరావడం లేదని అస్తవ్య స్తమైన పట్టణ నిర్మాణం కనీస సౌకర్యాలకు నోచుకోలేక ప్రజలు సతమతమవుతున్నారని తక్షణమే మున్సిపాలిటి ఎన్నికలు నిర్వహించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమావేశమై తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా అందుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎన్నికల సాధనం కోసం ఉద్యమం తరహాలో ప్రజలందరితో మమేకమై మున్సిపాలిటి ఎన్నికలు అయ్యేంత వరకు పోరాడదామన్నారు. రాష్ట్ర గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లడానికి వెనకాడబోమని చెప్పా రు. శనివారం రోజున మున్సిపల్ ఆఫీస్ ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్ట లక్ష్మ ణ్, వోడ్నాల శంకరయ్య, అబ్బాస్, నల్వల సమ్మయ్య, బోరిగాం వెంకటేష్, మాయ రమేష్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కల్వరి చర్చిలో మెగా రక్తదాన శిబిరం

### అందరూ సహకరిస్తే జిల్లాలో రక్త నిధులకు ఎలాంటి సమస్య ఉండదు

### ప్రవీణ్ షారోన్ ఫౌండేన్ల సేవా కార్యక్రమం ప్రశంసించిన జిల్లా కలెక్టర్




**ప్రజాపక్షం/ కాసిపేట :** అందరూ సహకరిస్తే జిల్లాలో రక్త నిధులకు ఎలాంటి సమస్య ఉండదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కూడా దీపక్ పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం అని ప్రవీణ్ షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేస్తూనే గుడ్ ప్రైడే సందర్భంగా ఈ ఏడాది కూడా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ ప్రశించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ప్రవీణ్‌షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ ప్రారంభించి, ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో రక్తం దొరకక తలసీమియా, సికిల్ సెల్ రోగులతో పాటు అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటారని తెలిపారు. అలాంటి వేళలో ప్రవీణ్ షారోన్ ఫౌండేషన్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 2016 నుంచి అనేక సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రవీణ్ షారోన్ ఫౌండేషన్లు బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసీమియా, సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ప్రవీణ్ షారోన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్‌డిఓ పి. హరికృష్ణ, ఎసిపి ఎ. రవికుమార్, మాజీ జడ్‌పిటిసి కార్కూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సెక్రటరి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఒబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, రక్తదాతలు పాల్గొన్నారు.

## షీ టీంపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రిలోని హైస్కూల్ విద్యార్థినులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో షీ టీం సభ్యులు బుధవారం అవగాహన కల్పించారు. స్థానిక శివాసి హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యా ర్థినిలతో షీ టీం సభ్యులు మాట్లాడుతూ రోడ్డుపై వెళ్తున్నప్పుడు గానీ, నిర్జన ప్రదేశాలల్లో గాని ఆకతాయిలు ఎవరైనా అల్లరి చేస్తే స్త్రీలకు, విద్యార్థినినులకు రక్షణ కల్పించడం కోసం షీటీం ఏర్పడిందని చెప్పారు. పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లను వివరిస్తూ సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఆకతాయిల నుండి, ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు 6303923700 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అత్యవసర సమయాలలో డయల్ 100 కి ఫిర్యాదు చేస్తే తక్షణమే షీటీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు ఫిర్యాదు అందించి షీటీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మహిళా కానిస్టేబుల్‌లు జ్యోతి, శ్రీలత, పాఠశాల ఇంచార్జి రవీందర్, ఉపాధ్యాయులు కళాభారతి, ప్రియాంక, మల్లేశం, మహేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/ మందమర్రి :** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను సేవా సమి తి అధ్యక్షురాలు జి. సరూప రాణి దేవేందర్ సందర్శించారు. మాట్లాడుతూ నిరుద్యోగ యువ తులకు మన సేవ సమితి ద్వారా టైలరింగ్, బ్యూటిషియన్, మగ్గం వర్క్స్, ఫాషన్ డిజైనింగ్‌లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలని కొంత సంపాదించి వారి కుటుం బాలకు అండగా ఉండాలన్నారు. దీని ద్వారా ఉత్పత్తి అయిన వస్తువులను విక్రయించడానికి హైదరాబాద్‌లోని శిల్పారామలో ప్రతీ సంవత్సరం జరిగే ఇంటర్నేషనల్ ఎగ్జిబీషన్ నాంపల్లిలో స్టాల్స్ నిర్వహిస్తున్నారని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్ కవిత, శిక్షకురాలు అభ్యర్థినిలు పాల్గొన్నారు.

## డిగ్రీ తృతీయ సంవత్సరం బిఎస్‌సి విద్యార్థులు క్షేత్ర పర్యటన



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ డిగ్రీ తృతీయ సంవత్సరం బిఎస్‌సి విద్యా ర్థులు క్షేత్ర పర్యటన నిమిత్తం రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి సందర్శించడం జరిగింది. గణిత, భౌతిక శాస్త్రాల విభాగాధిపతులు ఎం. రాజేశ్వర్, రోజ్ మెరి విద్యార్థులకు రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. ముఖ్యంగా కాకతీయుల కాలంలో దేవాలయ నిర్మాణంలో వాడిన సాండ్ బాక్స్ టెక్నాలజీ, పైకప్పు నిర్మాణంలో వాడిన సాంకేతికత, ప్రాచీన దేవాల యాలలో ఉపయోగించిన కొలతల విధానం, దేవాలయాల శైలి గురించి వివరించారు. ఇలాంటి క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం కలుగుతుందని ప్రిన్సిపల్ కె. శ్రీదేవి పేర్కొన్నారు.

## ఉత్పత్తికి సమష్టి కృషిచేయాలి

### జిఎం సేఫ్టి చింతల శ్రీనివాస్



**పజాపక్షం/ మందమర్రి :** ఎల్లప్పుడూ సాధించడానికి ప్రతీ ఒక్కరు సమిష్టి కృషిచేయాలని జిఎం సేఫ్టి చింతల శ్రీనివాస్ అన్నారు. మం దమర్రి ఏరియాలోని జిఎం సేఫ్టి చింతల శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ జి .దేవేందర్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సేఫ్టి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎం సేఫ్టి చింతల శ్రీనివాస్ హాజరై మందమర్రి ఏరియాకు చెందిన అన్ని డిపార్ట్మెంట్ల యొక్క సేఫ్టి పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టి జిఎం రఘుకుమార్, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సేఫ్టి ఆఫీసర్లు , డిపార్మెంట్ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# లెండిగూడ గ్రామ మహిళల పోరాటానికి న్యాయం

### బోలా పాటర్ మద్యం దుకాణాలపై పోలీసు దాడి



**ప్రజాపక్షం/ కెరమెరి:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పి చిత్తరంజన్, వాంకిడి సిఐ సత్యనారాయణ, కెరమెరి ఎస్‌ఐ విజయ్ పోలీసులు కలిసి తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని లెండిగూడ, బోలాపటార్ గ్రామాలను సందర్శించారు. లెండిగూడ గ్రామ మహిళా సంఘం సభ్యులు ఎఎస్‌పికి తమ గ్రామంలో మద్యం నిషేధించాలని తీర్మాణం చేశామని తెలిపారు. కాని భోలాపటార్ గ్రామంలోని దుకాణాల్లో దేశీదార్ విక్రయం కొనసాగుతుండడంతో లెండిగూడ గ్రామస్తులు అక్కడికి వెళ్లి మద్యం తాగుతున్నారని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎఎస్‌పి బోలాపటార్ గ్రామంలోని మూడు దుకాణాలపై వాంకిడి సిఐ, కెరమెరి ఎస్‌ఐ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి 56 దేశీదార్ (90ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం లెండిగూడ గ్రామ విద్యార్థులతో సమావేశమై 40 మంది విద్యార్థులకు స్టడి మెటిరియల్, పెన్నులు, వాటర్ బాటిళ్లు, ఫ్యాడ్లను విరాళంగా అందజేశారు. గ్రామ యువత కోసం వాలీబాల్ కిట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**ప్రజాపక్షం/జన్నారం :** ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఇషికా కన్సల్టేషన్ వారి ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్‌ల కొరకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 30 మంది విద్యార్థులు వివిధ కంపెనిలలో ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ఎఆర్ఎస్ ప్రిన్సిపల్ ముత్యం సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే రోజులలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, వనిత, రాజశేఖర్, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సేఫ్టి జనరల్ మేనేజర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** కార్పొరేట్ సేఫ్టి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ , బెల్లంపల్లి రీజియన్ సేఫ్టి జనరల్ మేనేజర్ రఘు కుమార్, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కె. రాజేందర్ లతో కలిసి ఏరియాలోని ఆర్కే న్యూ టెక్ గనిని మంగళవారం మూడవ బదిలీలో ఆకస్మీకంగా తనిఖీ చేశారు. అనంతరం మేనేజర్ కార్యాలయంలో గని యొక్క ప్లానులను జనరల్ మేనేజర్‌లు పరిశీలించి తర్వాత భూగర్భ గనిలోనికి దిగారు. డిపిల్లరింగ్ జరుగుతున్న గనులలో తీసుకుంటున్న జాగ్రత్త చర్యలను పరిశీలించారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని, ఉద్యోగలందరూ వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరిస్తూ ఉండాలని సూచించారు. పని ప్రదేశాలను ఎల్లవేళలా పరిశీలించాలని, ప్రతీ రోజు సిఫ్టి మేనేజ్మెంట్ ప్రోసిజర్స్‌ను పాటిస్తూ ఉండాలని సూచించారు. ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, గని మేనేజర్ స్వామి రాజు, గని రక్షణ అధికారి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అమ్మకు వందనం'

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో అమ్మకు వందనం ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కాతి సాంప్రదాయాలను నేర్పడంతో పాటు తల్లిదండ్రుల గొప్పతనాన్ని సమాజం పట్ల గౌరవాన్ని కృషిని నైతిక విలువల్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ హర్షవర్ధిని తెలియచేసారు. అమ్మ వందనం కార్యక్రమంకు విచ్చేసిన ముఖ్య అతిథులు ఏ జి. ఎం ప్రసాద్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల పాధాన్యతను తెలియజేశారు. చదువుతో పాటుతల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమమును నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల విభాగాలలోని ఉద్యోగుల గైర్హాజరు దురదృష్టకరం



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** ఏరియాలోని ఎస్ఆర్‌పి ఉపరితల గని, జిఎం కార్యాలయం, ఆర్కే 8, నస్పూర్ డిస్పెన్సరీలతో పాటు సెక్యూరిటీ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావడం దురదృష్టకరమని డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు అన్నారు. బుధవారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గైర్హాజర్ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ లో ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో 2024వ సంవత్సరంలో కనీసం వంద మస్టర్లు చేయని ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నేటి నుండి ప్రతీ నెల విధిగా 20 మస్టర్లు చేస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని గైర్హాజరు ఉద్యోగులకు సూచించారు. సంస్థలో ఉద్యోగం దొరకడం మీ అందరి అదృష్టమని ఉద్యోలందరూ హాజరు శాతాన్ని పెంచుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు చాలా సదుపాయాలు అందిస్తుందని ప్రతీ ఒక్కరు దృష్టిలో ఉంచుకొని విధులకు హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ రోజు నిర్వహించిన కౌన్సిలింగ్‌కు గైర్హాజరు ఉద్యోగులు 6 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరి బాజీ సైదా, డివై సిఎంఒ డాక్టర్ పి. రమేష్ బాబు, డివైపిఎం రాజేష్, ఒసిపి సినియర్ పిఒ బి. శంకర్, పిఒఎ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ ఆకుల అఖిల పాల్గొన్నారు.

## మహిళల సాధికారతపై విశేష కృషికి దక్కిన గౌరవం



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాలో ఆర్థిక చేరికల ద్వారా మహిళల సాధికారతపై విశేష కృషి చేసిన జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి గౌరవం దక్కింది. బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలిలో 2023–2024 సంవత్సరానికి గాను నిర్వహించిన స్త్రీనిధి 12వ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),సెర్ప్ సిఇఒ దివ్య దేవరాజన్ , స్త్రీనిధి ఎం.డి విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా అదనపు కలెక్టర్ రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కార అవార్డును అందుకున్నారు. స్త్రీ నిధి (మెప్మా)రుణాల రికవరిలో కొమురం భీం జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా 3వ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అసాధారణ నాయకత్వం, అంకితభావంతో పని చేయడంతో గుర్తింపు లభించి ప్రతిష్టాత్మకమైన అవార్డు పొందారని, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా 2023–2024 ఆర్థిక సంవత్సరంలో 94 శాతం రికవరి రేటును నమోదు చేసిందని, ఈవిజయంలో జిల్లా అదనపు కలెక్టర్ సామర్థ్యం, నిబద్ధత కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఆర్ఎం శ్రీనివాస్, మెప్మా హెడ్ మోతిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షల కేంద్రాలలోకి ఇతరులను అనుమతించొద్దు

### జిల్లా పరిశీలకుడు శ్రీనివాస్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలోని పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించడానికి జిల్లా పరిశీలకుడు టి.శ్రీనివాస్ బుధవారం రోజు గణిత విషయ పరీక్షను సారంగపూర్ మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ సారంగాపూర్,జీజెసి సారంగాపూర్ జెడ్పిహెచ్‌ఎస్ బీరవెల్లి లలో దిలవార్పూర్ మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ దిలావార్పూర్ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన గదులన్నీ తిరిగి అక్కడ జరుగుతున్న పరీక్షల నిర్వహణకు పరిశీలించారు.ఇన్విజిలేటర్ లు తప్పకుండా ఐడి కార్డ్స్ ధరించాల ని,సెల్ఫోన్లు తీసుకురావద్దని ఇతరులు ఎవరికి ప్రవేశం కల్పించవద్దని తెలిపారు.ఈ కేంద్రంలో ఎటువంటి కాపీయి ంగ్ జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని కేటాయి ంచబడిన సిబ్బందికి సూచించారు.అలాగే విషయం ఉన్న రోజు విషయం ఉపాధ్యాయులు ఎవరు కూడా విధుల్లో ఉండరాదని తెలియజేశారు.ఇన్విజిలేటర్‌లు ఓఎంఆర్లను జాగ్రత్తగా చెక్ చేసుకొని,సరైన విద్యార్థులను గుర్తించి, ఎవరి ఓఎంఆర్లు వారికి ఇవ్వాలపి సూచించారు. పరీక్షల విధల పట్ల జాగరూకతతో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి రమణా రెడ్డి,పరీక్ష కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు,శాఖాధికారులు,ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందించడమే లక్ష్యం

### * బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి :** బిసి రిజ ర్వేషన్ ఫలాలు బిసి కులంలోని అందరికి అం దించడమే తమ లక్ష్యమని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. పలు కులాలైన బుడ బు క్కల, దొమ్మరి, తమ్మల తదితర కులాల స్థితి గ తులను తెలుసుకునేందుకు బిసి కమి షన్ చైర్మన్, సభ్యులు జిల్లా పర్యటనకు విచ్చేశారు. ముం దుగా ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా వేములవాడ మహాలక్ష్మి వీధిలోని పలు కు లాల కుటుంబ సభ్యులు సిరిసిల్ల మార్కెట్ యార్డు సమీపంలోని ఇందిరా నగర్‌లోని గీతానగర్ సమీ పంలోని సమావేశం అయ్యారు. తమ్మల కులం వారితో బిసి కమిషన్ బాధ్యులు మాట్లాడారు. తు మ్మల కులానికి శూద్ర, నాన్ బ్రహ్మణ్ పేరిట కులం సర్టిఫికేట్ ఇవ్వడంతో ఆలయాల్లో అర్చక, ఇతర ఉద్యోగాల్లో పొందడంలో ఇబ్బంది పడుతు న్నామని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు త మ్మల పేరిట కులం సర్టిఫికేట్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కులం సర్టిఫికేట్లో తమ కులం పేరును గాడే వం శీయులుగా మార్చాలని దొమ్మరి కులం బాధ్యు లు విజ్ఞప్తి చేశారు. వేములవాడ, సిరిసిల్లలోని వారి ఇండ్లు, ఆర్థిక, విద్యా స్థితిగతులను కమిషన్ చైర్మన్, సభ్యులు తిరిగి పరిశీలించారు. వారి ఉ పాధి మార్గాలు, ఆదాయ స్థితి, విద్యాస్థితిపై ఆ రా తీశారు. కులం పేరు దొమ్మరి ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు.విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమా నానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాస్థితి వివరాలపై ఆరా.. అనంతరం వేముల వాడలోని న్యూ ఆర్బన్ కాలనీ, సిరిసిల్ల ఇందిరా నగర్‌లోని పిచ్చగుంట్ల(వంశ రాజ్), పలువురు ఇండ్లలోని వెళ్లి పరిశీలించారు. కాలనీ వాసు లతో మాట్లాడారు. వారు చేస్తున్న పని ఎన్ని కుటుంబాలు ఎందరు ఉన్నారో ఆరా తీశారు. నెల కు ఎంత ఆదాయం వస్తుంది? విద్యా స్థితి వివ రాలు అడిగి తెలుసుకున్నారు. బిసి రిజర్వేషన్ ఫలాలు కులంలోని అందరికి అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్న వారు ఆత్మ న్యూనతా భావానికి గురి కావద్దన్నారు. పిల్లలను తప్పకుండా చదివించాల ని, రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరిస్తామని తెలిపారు. బిసి కులాల్లోని అం దరికి రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు పరిష్కరించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాభాయ్, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, మహేష్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా బిసి సంక్షేమ అధి కారి రాజ మనోహర్ రావు, వివిధ బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ బోల్తా..

**ప్రజాపక్షం/సోన్ :** నాగపూర్ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న బి.ఎన్.ఆర్‌జె 11జిసి 7473 నంబర్ గల కంటైనర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బోల్తా పడిన సంఘటన బుధవారం సోన్ మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా సమీపంలో చోటుచేసుకుంది.డ్రైవర్ దుర్గేశ్ కుమార్,ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం కంటైనర్ ను అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు ప్రక్కన బోల్తాపడవేసినాడు.డ్రైవర్‌కు చిన్న చిన్న గాయాలు అయినవి.పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్నటువంటి హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్‌రెడ్డి తో దరఖాస్తు తీసుకొని ఎస్సై గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేటి నుంచి వైద్య ఆరోగ్యశాఖలో బయోమెట్రిక్ హాజరు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గురువారం నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ అమలు చేస్తున్నట్లు జిల్లావైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు.గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్యవేక్షించడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల బయోమెట్రిక్ మరమ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయలేదని తెలిపారు.వాటిన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవసరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరును రేపటి నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు.

## అడెల్లి ఆలయ హుండీ లెక్కింపు పూర్తి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి దేవాలయం హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు.లెక్కింపులో నగదు రూ.36 లక్షల 46వేల 375 రాగ, మిశ్రమ బంగారం 210 గ్రాములు,వెండి 4 కిలోల 700 గ్రాములు వచ్చినట్లు ఈవో రమేష్ తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పరిశీలకులు రంగు కిషన్ గౌడ్,అడెల్లి ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు, గ్రామాల సేవ సభ్యులు ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పరీక్షల సహాయ కమీషనర్ ముడారపు పరమేశ్వర్ బుధవారం రోజు నిర్మల్ లోని రవి,వశిష్ట, ఈద్గావ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలకు సందర్శించారు.సిఎస్,డిఓలకు పలు సూచనలు చేశారు.ఇవ్వబడిన నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎటువంటి పొరపాట్లు చేయరాదన్నారు. విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆసక్తి గల అభ్యర్థులు వారసంత వేలంలో పాల్గొనాలి



**ప్రజాపక్షం/ముథోల్ :** మం డల కేంద్రంలోని గ్రామ పం చాయతీ కార్యలయ ఆవరణలో నేడు(గురువారం) ఉద యం 10:30 గంటలకు నిర్వ హించే వారసంత వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనవచ్చని స్థానిక పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ ఒక ప్రకటనలో కోరారు.వారసంత వేలంలో పాల్గొనే టెండర్ దారులు పదివేల రూపాయలను ధరవత్తుగా జమచేడంతో పాటు రెండు బ్యాంకు చెక్కులను సమర్పించాలని తెలిపారు.అదేవిధంగా టెండర్ దక్కించుకున్న వారు 24 గంటలలో పాడిన వేలం మొత్తంలో 50 శాతం అమౌంట్ చెల్లించి గ్రామ పంచాయతీ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## నిజాంసాగర్ తైబజార్ వేలం



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని తైబజార్‌కు బుధవారం వేలంపాట నిర్వహించినట్లు మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్ బిక్షపతి తెలిపారు. ఈ తైబజార్‌కు పిట్లం గ్రామానికి చెందిన హన్మండ్లు అనేవ్యక్తి 2 లక్షల 500 ల యరూపాయలకు వేలం పాడి దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీంరావు, కారోబార్ సాయిలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం లోకేశ్వరంలో జరిగింది.ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో కేటాయించిన నిధుల్ని ఏమాత్రం పెంచకుండా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించడం జరిగింది.8 6000 కోట్లు మాత్రం కేటాయించి చేతులు దులుపుకుంది.రెండు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. జాబ్ కార్డు ఇవ్వాలని ,200 రోజులు పని కల్పించాలని రోజుకి 800లు కూలి చెల్లించాలని 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని,ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## బైంసా పట్టణంలో భరోసా సెంటర్ ప్రారంభం

### జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల




**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో భరోసా సెంటర్ లొ అనుభజ్ఞులైన కౌన్సిలర్స్ చేత కౌన్సెలింగ్ ప్రారంభం.కొన్ని కేసులలో క్షణికావేశంలో దూరంగా ఉంటున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి సమస్పర్థలు దూరం చేయటం కోసం భరోసా సెంటర్ ను ప్రారంభించి ఈ రోజు కొంత మంది కి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది.ప్రతి బుదవారం భరోసా సిబ్బంబది బైంసా పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి బుధవారం బైంసా పట్టణం లోని ఎస్పి క్యాంప్ కార్యాలయం లో ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి బైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి బుధవారం భరోసా సెంటర్ సిబ్బంది. అందుబాటు లో ఉంటారు కాబట్టి అనుభవజ్ఞులైన కౌన్సిలర్ ల యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్,ఇన్స్పెక్టర్ లు నైలు,గోపినాథ్,మల్లేష్,భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి,శిరీష,క్యాంప్ ఇన్చార్జిజ రఘువీర్ పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/ముధోల్:** నియోజకవర్గంలోని బాసర ట్రిపుల్ ఐటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేస్తున్న కార్మికులకు ముధోల్ బీజేపీ నాయకులు తాటివార్ రమేష్ ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగింది.కార్మికుల గోసను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కి తెలపగా ఆయన వెంటనే స్పందించి వర్సిటీ వైస్ ఛాన్సలర్ తో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీని కోరగా మరో మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని వాగ్దానం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.పెండింగ్ సమస్యలలో భాగంగా నెలసరి వేతనాలు,పిఎఫ్,ఈ.ఎస్.ఐ ప్రతి నెల నెల సమయంలోపల చెల్లించాలని కోరినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులకనుగుణంగా కార్మికుల వేతనాలు తదుపరి పెండింగ్ సమస్యలు పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ యాదవ్,వేంకటాపూర్ రాజేందర్,భూమేష్,సాయినాథ్, లవన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాల్లోను విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎడపల్లి మండలం జైతాపూర్ సోసైటీ ఛైర్మన్ నారాయణ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ సోసైటీ ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామంలో రబీ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొను గోలు కేంద్రం సోసైటీ ఛైర్మన్ నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లాడు తూ.. రైతులు తమ ధాన్యాన్ని 17శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండే విధంగా తూర్పార పెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని రైతులను కోరారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాల్ కు రూ. 500 బోనస్ పొందాలని సూచించారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయవంతం చేయాలని ఛైర్మన్ అన్నారు. తహసీల్దార్ కె.ధన్వాల్, ఏవో సిద్దిరామేశ్వర్, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సుభాష్, సోసైటీ సభ్యులు,పాల్గొన్నారు.

## జవహార్ నవోదయకు సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక





**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జవహార్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 6వ తరగతి ప్రవేశానికి గత జనవరి మాసంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన సిరికొండ మండల కేంద్రానికి చెందిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంపికైనట్లు సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న టి.సాధ్వి, టి.శివానీలు 2025–26 విద్యా సంవత్సరం 6వ తరగతి చదువుటకు ఎంపకైనారనిపాఠశాల స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిం చే జవహార్ నవోదయకు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు అభినందనీయమని ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు.

## పొతంగల్ మాల మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కోటగిరిః** తెలంగాణ మాల సంఘం వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆదేశాల మేరకు బాన్సువాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న ఆధ్వర్యంలో పొతంగల్ మాల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోతంగల్ మండల మాల సంఘం అధ్యక్షులుగా జ్యోతి పాల్, గౌరవ అధ్యక్షులు నిమ్మల దిగంబర్, ఉపాధ్యక్షులు వ్యాపారి లక్ష్మ ణ్, సుభాష్, ప్రధాన కార్యదర్శి కాలే సాయిలు, సహాయ కార్యదర్శి సోంపూర్ రాజేందర్, బేగరి కృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు సోంకాంబ్లే యాదు, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రావు, కోశాధికారి నిమ్మల రమేష్, సలహాదారులు కాంబ్లే ప్రకాష్, కాషావార్ భీమ్ రావ్, హంసరాజ్, ప్రకాష్, సభ్యులు రామోజీ రాములు, వాగ్మారే రాజు, అర్జున్, రాం చందర్, విలాస్ కాలే యాదవ్ రావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోటగిరి మాల మండల కమిటీ ఎన్నిక...

కోటగిరి మండల మాల కమిటీ అధ్యక్షులుగా దండు భూమయ్య, ఉపాధ్యక్షులుగా గైని శంకర్, దండు లాలు, ప్రధాన కార్యదర్శిగా పాల గంగారాం, సహాయ కార్యదర్శిగా గైని మారుతీ, శివ శంకర్, యువజన విభాగం అధ్యక్షులుగా బేగరి గంగాధర్, సోషల్ మీడియా అధ్యక్షులుగా సిద్దిని గారి సంజీవ్, కోశాధికారిగా మోరే జీవన్, సలహాదారులుగా గోపాల కృష్ణ, నీరడి సంతోష్, పులి లక్ష్మ ణ్, ఆవుల గంగారాం, సభ్యులు నీరడి శ్యామ్ రావ్, నీరడి సందీప్, గైని చిన్న సాయిలు, బేగరి బాలరాజ్, గైని గంగారాం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో బాన్సువాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న, మాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్




**ప్రజాపక్షం/ ఎడపల్లి :** వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా ఎడపల్లి మండలంలో సోసైటీ ఆధ్వర్యంలో ధా న్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభం చేస్తామని జాన్కంపేట్ సోసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో జాన్కంపేట్ సోసైటీలో బుధవారం విండో అధ్యక్షుడు మిద్దెన రేందర్ అధ్యక్షతన సింగిల్ విండో మహాజన సభను నిర్వహించారు. ముందుగా కార్యదర్శి గంగా రెడ్డి జమా ఖర్చుల లెక్కల వివరాలను సంఘ సభ్యులకు, రైతులకు చదివి విన్పించారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పలు సమస్యలను సభలో లేవనెత్తారు. మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయని, కావున సోసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరారు. ఇందుకు స్పందించిన అధ్యక్షులు త్వరలోనే గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభలో రెండు లక్షల రుణం ఉన్న రైతుల రుణమాఫీ చేయాలని, సోసైటీ స్థలంలో గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరుకు సోసైటీ ఆధ్వర్యంలో ధర్మకాంట ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయింపు చేయాలని, ఎన్డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సభ్యులు, రైతులు తీర్మా నాలు చేశారు. ఈ మహాజన సభలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, డైరెక్టర్లు ఓర్సు సాయిలు, గద్ద సాయిలు, బిల్ల సాయిలు, చిన్న లక్ష్మి, సంఘ సభ్యులు, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు, సోసైటీ కార్యదర్శి గంగారెడ్డి, సంఘ సిబ్బంది ప్రవీణ్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/నందిపేట్** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుదవారం ఉపాధి హామీ కింద మంజూరైన సిమెంటు రోడ్డు పనులను బిజెపి నాయకులు ప్రారంభించారు. స్తానిక పద్మ శాలి సంఘం నుంచి గుల్లే బోజన్న ఇంటి వరకు సిమెంటు రోడ్డు కు 5 లక్షల రూపాయలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంజూరు చేశారు. పంచాయతీ రాజ్ ఏ.ఈ. సమక్షంలో రోడ్డు పనులు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సిద్దాపూర్, సంజీవ్, పిస్క కుశల్, సుమిత్, సకినం రమేశ్, దిలీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జై బాపు.. జైభీమ్..జైసంవిధాన్..

## వినయ్ కుమార్ రెడ్డి
## ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డిపై ఘాటు విమర్శలు




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికే నియోజకవర్గంలో సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పిప్రి గ్రామంలో యాదవ సంఘంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆలూరు, ఆర్మూర్ మండలాల ఇన్‌చార్జి మునుపెల్లి సాయిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మారా చంద్రమోహన్ హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశాన్ని పెట్టాలని బిజెపి ప్రయత్నం చేస్తోందని, వారి చేతుల్లో దేశం వెళితే మన బతుకులు భద్రంగా ఉంటాయా మీరే ఆలోచించాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరముందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. అనంతరం వినయ్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ నీకు దమ్ముంటే జిల్లాకు వచ్చిన నవోదయ స్కూల్‌ను నీ అంకాపూర్ గ్రామంలో పెట్టుకొని నువ్వేంటో నిరూపించుకో, ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను పిప్రి గ్రామానికి సమీపంలో ఉన్న జూనియర్ డిగ్రీ కాలేజ్ దగ్గర్లో నిర్మాస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. జీరో అవర్లో ఏం మాట్లాడాలో తెలియని నువ్వు జీరో అవర్లో నియోజకవర్గంలో ముఖ్యమైన సమస్యలు మాట్లాడాలే గాని సభా సమయాన్ని వృధా చేస్తున్నావ్ తప్ప నువ్వు చేసిందేమి లేదని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఇప్పటికి రెండు వందల కోట్లు నిదుల నియోజకవర్గానికి తెచ్చాను, మరి నువ్వు ఎంత నిధులు తెచ్చావో చూయించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో రూపాయికి వైద్యం అందిస్తానని అక్కడ దుకాణం తెరిచి ఇపుడు అద్దుకోవటానికి తాళం వేసి డాక్టర్లకు జీతాలు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇంకోసారి నాపైన గాని మా ప్రభుత్వం పైన గాని పిచ్చిపిచ్చిగా వాగితే నిన్ను గ్రామంలో తిరగనివ్వమని ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఇస్సాపల్లి జీవన్, మాక్లూర్ మండల అధ్యక్షుడు గ్రామ శాఖ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అమృతరావు, అశోక్ యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్‌లో మంజూరైన పనులను త్వరగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** నీతి అయోగ్‌కు సంబంధించి ఆస్పిరేషనల్ బ్లాక్‌లో భాగంగా జిల్లాలోని తిర్యాణిలో మంజూరైన పనులను త్వరగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పలు శాఖ అధికారులతో ఆస్పిరేషనల్ జిల్లా బ్లాక్ కింద మంజూరైన పనులను చేపట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఆస్పిరేషనల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అంబులెన్స్ సర్వీస్ కల్పించేందుకు అవసరమైన పరిపాలన అనుమతులు రూపొందించాలని తెలిపారు. 20 గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలతో శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు ఆర్ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో స్కిల్ డెవప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణానికి అనుమతులు పొందాలని తెలిపారు. ఆస్పిరేషనల్ తిర్యాణి బ్లాక్‌లో భాగంగా తిర్యాణి మండలంలో పాఠశాలలు, రైతు వేదికలు, ప రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో డిజిటల్ ఇంప్రూవ్మెంట్‌లో భాగంగా కంప్యూటర్లు, ప్రింటర్లను సమకూర్చాలని, 14 మోడల్ అంగన్ వాడీ భవనాల నిర్మాణానికి స్థలం, అవసరమైన పరిపాలన అనుమతులు పొందాలని తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్య నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, విద్యాశాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** 15 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక చొరవతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మండలంలోని ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశామని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, బలరాం, డాక్టర్ నారాయణ, కృష్ణ, అంజయ్య, రవి, విఠల్, సాయిలు, గోపాల్, గఫర్, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న వాహన వేలం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 29న ఉదయం 11గంటలకు ఒక టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని వేలం వేస్తున్నట్లు మోర్తాడ్ ఎక్సైజ్ సీఐ గుండప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 29/3/2025 న ఎక్సైజ్ కార్యాలయంలో 25శాతం ఈఎండీ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని గుండప్ప తెలిపారు.

## పూజా కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలో హనుమాన్ దీక్షా స్వాములు 16వ సామూహిక మహా మండల పూజ కరపత్రాలను బుధవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ ఒకటోతేదీన పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రాంగణంలో మహా మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు హనుమాన్ దీక్షా పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు హనుమాన్ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశి సంతోస్ శర్మ, సొసైటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, దీక్షా స్వాములు అంబిల్‌పూర్ రాజు, దత్తు, శంకర్ గౌడ్, మహేశ్ కుమార్, కల్లెటి వెంకటరమణ, సాయి బాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని మంగుళూరు గ్రామపంచాయతీలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సహకారంతో పాడ ఇరైతులకు రుణ సధుపాయం కల్పిస్తామన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్ళ పరిశ్రమల ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిలు, దత్తు, ఏఎంసీ కార్యదర్శి శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** గాంధారి పోలీసు స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న వడ్ల రవి ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు మృతుడి స్నేహితులు పోలీసు స్టేషన్ తరపున 3 లక్షల 20 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజే శారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ అందరితో కలుపుగా ఉండి విదుల పట్ల అలసత్వం వహించకుండా ఉండే రవికుమార్ తమ మధ్య నుండి వెళ్లిపోవడం ఎంతో బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. రోడ్డుపైన ప్రయాణించేట ప్పుడు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని, వారు చేసే తప్పిదాల వల్ల ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. కార్యక్రమంలో సిఐ సంతోష్, ఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీకాంత్, భాను, భవిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతి మృతి



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని మంగుళూరు గ్రామ శివారులో గల 161 ఎస్ఎన్‌పి రహదారిపై జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అల్లాదుర్గ్ రెసిడెన్షియల్ నుండి తన కుమార్తె విజయ లక్ష్మి (12)ని తన తండ్రి బైకుపై ఇంటికి తీసుకువస్తుండగా రాంగ్ రూట్‌లో వచ్చిన బొలేరో వాహనం బైకును వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తెలకు తీవ్ర గాయాలు కాగా వీరిని ఆసుపత్రికి తరలిస్తు ండగా మార్గమధ్యలో కుమార్తె విజయలక్ష్మి మృతిచెందినట్లు వారి కుటుంబీకులు పేర్కొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న పోచారం

**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని రాంపూర్ తండా గ్రామంలో దేశాయిపేట్ సొసైటీ వైస్‌ఛైర్మన్ అంబర్‌సింగ్ గుండెపోటుతో మృతి చెందడంతో బుదవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి మృతదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. సొసైటీ వైస్ ఛైర్మన్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని పోచారం కన్నీటి పర్యంతమయ్యారు. వారి కుటుంబ సబ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో నాయకులు కృష్ణారెడ్డి, నార్ల సురేస్ గుప్తా, పిట్ల శ్రీధర్, హరి సింగ్, గురువినయ్, మోహన్ నాయక్, నరసన్న చారి, గోపాల్ రెడ్డి తండా వాసులు తదితరులున్నారు.